GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
T MEDIA
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి :6 సంచిక : 242 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ ఆదివారం 21-04-2024 పేజీలు : 2

## అన్నదాత ఆశలపై నీళ్లు..
### -ఈదురుగాలులతో అపార నష్టం

**టీ మీడియా, ఏప్రిల్ 20, మహానంది:** వండ్లలం గాజులపల్లె గ్రామంలో అకాల ఈదురుగాలులతో అన్నదాతకు అపార నష్టం వాటిల్లింది. అదే గ్రామానికి చెందిన రైతులు జూటూరు పుల్లయ్య, జూటూరు చక్రపాణి, మహాదేవపురం వెళ్లే రస్తాయందు మూడు ఎకరాలు గుత్తకు తీసుకొని, అరటి పంట సాగు చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం వీచిన అకాల ఈదురుగాలకు చేతికొచ్చిన అరటి పంట మొత్తం నేలకూలి, ఆరు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఆరుగాలం శ్రమించి పంట చేతికొస్తున్న సమయంలో నష్టం వాటిల్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం పడిన కష్టానికి పంట చేతికొస్తుందని సంబురపడుతున్న దశలోనే రైతుల ఆశలను ఈదురు గాలులు గల్లంతు చేశాయి.ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# కార్మికులు చూపు ఎటువైపు...?
## -ఇండస్ట్రియల్ ఓటర్లు కీలకం -అత్యధికంగా పటాన్ చెరు సెగ్మెంట్లో

**టీ మీడియా, ఏప్రిల్ 20, హైదరాబాద్ బ్యూరో :** ఇక్కడి కార్మికులు చూపు ఎటువైపు, వారిదే ఇక్కడ గెలుపు. వారి ఓట్లు కీలకం అందరి చూపు వారి పై మళ్ళింది. సంగా రెడ్డి మెదక్ పార్లమెంట్ పరిధి లో అత్యధికంగా పటాన్ చెరు సెగ్మెంట్లో 4,10,170 ఓటర్లు ప్రధాన పార్టీల అభ్యర్థుల మూలాలు ఇక్కడే ఉన్నాయి.

సంగారెడ్డి, : మెదక్ పార్లమెంట్ పరిధిలో అభ్యర్థుల గెలుపోటములపై పటాన్ చెరు అసెంబ్లీ సెగ్మెంట్ ప్రభావం చూపనుంది.సంగారెడ్డి, మెదక్, నర్సాపూర్, గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల కంటే పటాన్ చెరు సెగ్మెంట్ లో అత్యధిక ఓటర్లు నమోదై ఉన్నారు. పైగా మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులకు పటాన్ చెరుతో సంబంధం ఉండడమే కాకుండా వారి మూలాలు ఇక్కడే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు, కాంగ్రెస్ క్యాండిడేట్ నీలం మధు, బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి పటాన్ చెరు నియోజకవర్గంపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ సెగ్మెంట్ ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు ఇక్కడే స్థిరపడుతుండడంతో ఓటర్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఇందులో ఎక్కువగా ఉద్యోగులు, కార్మికులే ఉండడంతో అభ్యర్థులు వారిపైనే ఫోకస్ పెట్టి ప్రచారాస్త్రాలు సంధిస్తున్నారు.





### ఓటర్లు 4,10,170 మంది

జనవరిలో విడుదల చేసిన ఓటర్ జాబితా ప్రకారం పటాన్ చెరు అసెంబ్లీ సెగ్మెంట్ లో 4,10,170 ఓటర్లు ఉన్నారు. మిగతా 6 నియోజకవర్గాలతో పోలిస్తే ఓటర్ల సంఖ్య ఇక్కడ ఎక్కువగా ఉంది. మెదక్ ఎంపీగా ఎవరు గెలవాలన్నా పటాన్ చెరు ఓటర్లే కీలకమవుతున్నారు. ఈ క్రమంలో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు వివిధ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎక్కువగా పటాన్ చెరు, తెల్లాపూర్, అమీన్పూర్, ఇస్నాపూర్, రుద్రారం, గుమ్మడిదల, జిన్నారం ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులు నేరుగా ఇంటింటికీ తిరిగి ఓట్లు అడిగే పరిస్థితి లేకపోవడంతో ప్రధాన కూడళ్లు, కాలనీలు, అపార్ట్మెంట్ల పరిధిలో ఉండే ఓటర్లను కలుస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. పార్టీలోని సెకండ్ క్యాడర్ లీడర్లు, కార్యకర్తలు క్యాండిడేట్ల తరఫున ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పటాన్ చెరు నియోజకవర్గ ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపిస్తారనేది ఆసక్తిగా మారింది.

### ఆ ముగ్గురు ఇలా..

మెదక్ లోక్ సభ ఎన్నికల బరిలో నిలిచిన మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులకు పటాన్ చెరు అసెంబ్లీ సెగ్మెంట్ తో సత్సంబంధాలు ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు స్వగ్రామం పటాన్ చెరు మండలం చిట్కుల్. ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా మధు ఏకగ్రీవంగా ఎన్నికై స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మంచి ఇమేజ్సంపాదించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీ చేసినప్పటికీ వ్యక్తిగత ఇమేజ్ తో 40 వేల పైచిలుకు ఓట్లు సాధించి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపించారు.

**ఈ క్రమంలోనే సర్పంచ్ నుంచి ఎంపీగా పోటీ చేసే స్థాయికి ఎదిగారు.**

బీఆర్ఎస్ క్యాండిడేట్ వెంకట్రామిరెడ్డి సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేసి పటాన్ చెరు ఓటర్లకు సుపరిచితుడిగా ఉన్నారు. పైగా ఇతను ఇదే నియోజకవర్గంలోని తెల్లాపూర్ లో స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని స్థానిక పొలిటికల్ లీడర్లతో సంబంధాలు కలిగి ఉన్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు విషయానికి వస్తే ఆయన రాజకీయ ప్రస్థానం పటాన్ చెరు నుంచే మొదలైంది. పాత్రికేయుడిగా, న్యాయవాదిగా పనిచేయడంతో ఆయనకు స్థానికంగా పరిచయాలు బాగానే ఉన్నాయి. తెలంగాణ ఉద్యమం టైంలో పటాన్ చెరు నుంచి రాజకీయలు చేసి దుబ్బాక ఎమ్మెల్యేగా ఎదిగారు. అయితే వీరిని పటాన్ చెరు నియోజకవర్గ ఓటర్లు ఏ మేరకు ఆదరిస్తారనేది తెలియాల్సి ఉంది.

## పాలమూరు చౌరస్తాలో
# తేల్చుకుందాం..రా..?
### బిజెపి నేత, అభ్యర్థి డీకే అరుణ సవాల్

**టీ మీడియా, ఏప్రిల్ 20, ఉమ్మడి మహాభూనగర్ బ్యూరో :** ఎన్నికల కోడ్ వచ్చాక సీఎం రేవంత్ ఐదు సార్లు పాలమూరుకు వచ్చారని,లి విమర్శలు చేయడం కాదు.. పాలమూరు చౌరస్తాకు రా..తేల్చుకుందాం అంటూ బిజెపి నేత, మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె అరుణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.లి ఈ ప్రాంత బిడ్డగా తాను ఇక్కడి ప్రజల మన్ననలు పొందుతుంటే కాంగ్రెస్ ఓర్వలేకపోతోందని అందుకే ఓ మహిళ అని కూడా చూడకుండా ముఖ్యమంత్రి తన స్థాయిని మర్చిపోయి దొరసాని, తొక్కుతా అని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారనిలి ఫైర్ అయ్యారు. నన్ను తొక్కుతా అంటావా? రా దమ్ముంటే ఎక్కడికోస్తావో రా? బిడ్డా నోటికొచ్చినట్లు మాట్లాడుతావా? నీకు తల్లి, చెల్లి లేదా? నీకు బిడ్డా లేదా? ఒక మహిళా నేత గురించి ఎలా మాట్లాడాలి అన్న సంస్కృతి కూడా లేదా? మిస్టర్ రేవంత్ రెడ్డి నీ భాష మార్చుకోలి అంటూ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి అరుణమ్మ గురించి మాట్లాడే ముందు నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలన్నారు. ఒక మహిళను ఓడించేందుకు గుంపులు కట్టి నోటికొచ్చినట్లు మాట్లాడితే పాలమూరు ప్రజలు క్షమించరని,లి రేవంత్ రెడ్డి నీచ, అహంకార సంస్కృతిని చూసి ప్రజలు అసహించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన అరు గ్యారంటీలపై మాట్లాడకుండా రేవంత్ రెడ్డి ఇక్కడి కొచ్చి నోటికొచ్చినట్లు తిట్టి పోతున్నారనిలి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉండి పాలమూరు కోసం ఏం చేశారో చెప్పాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.రేవంత్ రెడ్డి నా బాగోతం చెప్తానన్నావ్.. నీ బాగోతం ఏంటో నేను విప్పుతా.. దమ్ముంటే పాలమూరు.తెలంగాణ చౌరస్తకి రావాలనిలి చాలెంజ్ చేశారు. 'మిస్టర్ రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన దొంగవి ప్రధాని మోడీపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావాలి అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్య మంత్రి పదవి పరువు కాపాడు, గద్వాల కోట గురించి, నా నీతి జాతి గురించి మాట్లాడే హక్కు నీకు ఎక్కడిది?. డీకే సత్యరెడ్డి, చిట్టెం నర్సిరెడ్డి గురించి మాట్లాడే హక్కు నీకు ఎక్కడిదనిలి ప్రశ్నించారు. ఆగస్టులోగా రైతు రుణమాఫీ రాకపోతే నీ సీఎం పదవికి రాజీనామా చేస్తావా?లి అని రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. హామీలు అమలు చేయకపోతే పదవి వదిలేస్తావా? ఈ సవాల్ కు సిద్ధమా? అని ప్రశ్నించారు. దేవుళ్ల మీద కాంగ్రెస్ దొంగ డ్రామాలు ఆపాలన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే మీ కుటుంబాల మీద ప్రమాణం చేయాలన్నారు.లి ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా సింపతీ కోసం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు? మీకు దమ్ముంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. అరుణమ్మ గెలిస్తే పాలమూరుకు నిధులు వస్తాయన్నారు.



## హైదరాబాద్‌లో
# తాగునీటికి డోకా లేదు..
### -నాగార్జున సాగర్ ఎమర్జెన్సీ పంపింగ్

**టీ మీడియా, ఏప్రిల్ 20,హైదరాబాద్ :** మహానగరానికి వేసవి నీటి కష్టాలు గట్టెక్కించేందుకు జలమండలి శ్రీకారం చుట్టింది. అందుకోసం నాగార్జున సాగర్ జలాశయంలో ఎమర్జెన్సీ పంపింగ్ మొదలుపెట్టింది. 10 పంపులను ఉన్నతాధికారుల సమక్షంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. నాగార్జున సాగర్ లో నగర తాగునీటి అవసరాల దృష్ట్యా ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించినట్లు ఎండి తెలిపారు. అవసరమైతే, రెండో దశ అత్యవసర పంపింగ్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. నీటిలో తేలియాడే సబ్ మెర్సబుల్ పంపుల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మే నెల 15 తేదీ నుంచి ఎల్లంపల్లి జలాశయంలో అత్యవసర పంపింగ్ ప్రారంభిస్తున్నట్లు వివరించారు.



### ఆందోళన వద్దు

ఇదే కాకుండా.. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు జలాశయాల్లో పుష్కలంగా నీరుందని, హైదరాబాద్ మహా నగర తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా తాగునీరు అందించడానికి జలమండలి సిద్ధంగా ఉందన్నారు. నీటి వినియోగదారులందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎండీ విజ్ఞప్తి చేశారు,ఇదిలావుంటే, నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 508 అడుగులకు చేరింది. నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో.. ఈ ప్రభావం హైదరాబాద్ తాగునీటి మీద పడకుండా. ఉండేందుకు ఏడేళ్ల తర్వాత అత్యవసర పంపింగ్ ప్రారంభించారు. చివరి సారిగా 2017 లో పంపింగ్ చేశారు. సాగర్ జలాశయంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు నుంచి పుట్టగండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని లిఫ్ట్ చేసి, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా నీటిని సేకరిస్తున్నారు. అక్కడ నీటిని శుద్ధి చేసి.. వాటిని హైదరాబాద్ కు తరలిస్తున్నారు.

ఓఆర్ఆర్ వరకు విస్తరించిన హైదరాబాద్ మహా నగర వాసుల తాగునీటి అవసరాల కోసం జలమండలి సరఫరా చేస్తోంది. నాగార్జున సాగర్ జలాశయం, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్ - 1, 2, 3 ద్వారా రోజుకి 270 ఎంజీడీల నీటిని తరలిస్తోంది. ఈ లెక్కన నెలకు 1.38 టీఎంసీల నీటిని సరఫరా చేస్తుంది. అయితే ఏప్రిల్ 20వ తేదీ నాటికి నాగార్జున సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 127.630 టీఎంసీ, 507.600 అడుగులు ఉంది. గతేడాది ఇదే రోజున 156.670 టీఎంసీలు, 524.000 అడుగుల నీరు ఉంది.

### గతేడాదితో పోలిస్తే అధికం

ఈ ఏడాది నగరానికి సరఫరా చేసే సామర్థ్యం 2600 ఎంఎల్డీలకు పెంచారు. గతేడాదితో పోలిస్తే.. ఈ సంవత్సరం 175 ఎంఎల్డీల అదనపు నీటిని సరఫరా చేస్తురు. ఈ నీటిని ప్రధానంగా బోర్ వెల్స్ ఎండిపోయిన ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నట్లు వాటర్ వర్క్స్ అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే ఏప్రిల్15వ తేదీ నుంచి హిమాయత్ సాగర్ నుంచి అదనంగా 7 ఎంజీడీల నీటి సరఫరా చేస్తున్నట్లు జలమండలి పేర్కొంది. వచ్చే నెల 15 నుంచి మరో 30 ఎంఎల్డీల అదనపు నీరును సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. ఇక ఏప్రిల్ 10వ తేదీ నుంచి ఉస్మాన్ సాగర్ నుంచి 5 ఎంఎల్డీల నీరు సరఫరా చేశారు. రెండు మైక్రో ఫిల్టర్స్ ను ఆక్టివేట్ చేశారు. వచ్చే నెల 5 నుంచి మరో 4 మాడ్యులర్ నీటి శుద్ధి కేంద్రాల ద్వారా 12 ఎంఎల్డీల నీటిని సరఫరా చేయనున్నట్లు హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు తెలిపింది.



## రాలిన మామిడి,
# కౌలు రైతుకు గుండె కోత.

**టీ మీడియా, ఏప్రిల్ 20,** ఓదెల:పెద్దపెల్లి జిల్లా,ఓదెల మండల కేంద్రంలో అకాల వర్షాల కారణంగా గ్రామంలో ఈదురుగాలులు విపరీత%శీ%గ పెట్టడంతో హరిపురానికి వెళ్లే రహ దారిలో ఉన్న అప్పని కుమార స్వామి యొక్క 7 ఎకరాల మామిడి తోట లో విపరీతంగా గాలులు పెట్టడంతో చేతికి అందే మామిడి కాయలు నేల పాలు అయ్యాయి మామిడి తోట కౌలు పట్టిన కౌలు రైతు మంద కుమారస్వామి ఉదయం సమయంలో మామిడి తోటకు వెళ్లి చూసేసరికి ఈదురు గాలులకు మామిడికాయలు మామిడి పిందెలు నేల పాలు కావడంతో అపర నష్టం జరగడంతో కౌలు రైతుకు గుండె కోత మిగిలిందని జీవనోపాధి కోసం 7 ఎకరాల మామిడి తోటలు కౌలు పట్టినామని కౌలు డబ్బులు పోంగా మిగిలిన వాడితో జీవనోపాధి గడిపేవారమని ఇలా నష్టం జరగడంతో కవులు డబ్బులే కట్టే పరిస్థితి లేదని అదేవిధంగా ప్రభుత్వం జరిగిన నష్టపరిహారాన్ని గుర్తించి ఆదుకోవాలని కౌలు రైతు మంద కుమారస్వామి తన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓటు హక్కుతో పాటు నామినేషన్ ప్రక్రియలో పాల్గొనాలి



**టీ మీడియా, ఏప్రిల్ 20 , వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎంపి స్థానాలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ%శీ% అయ్యింది.ఈ ఎంపీ స్థానాలలో యువతీ, యువకులు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో పాటు నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ పార్టీలకు కొందరి వ్యక్తులకు సంబందిచినది కాదు. ప్రతి ఒక్కరి హక్కుగా భావించాలి. గత ఎమ్మెల్యే ఎన్నికలలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థుల ఓట్లు ప్రాధాన్యం సాధించాయని చెప్పవచ్చు .కార్యకర్తలకు విజ్ఞప్తి కార్యకర్తల కాదు మంచి కార్యానికి కర్తలుగా ఉంటారని ఆశిస్తున్నాను.మన చుట్టూ ఉన్న సమస్య లపై మారుతున్న రాజకీయ ప్రమాణలపై విద్యా వంతులు, మేదాలవు, సామాజిక వేతలు ఆలోచించండి రేపటి భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా ఉండాలి. విద్యా వంతులు మనకు ఎందుకు అనుకుంటే భావితరాల భవిష్యత్ పై ప్రభావం పడుతుందని తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



**టీ మీడియా, ఏప్రిల్ 20, వనపర్తి బ్యూరో :** బసవన్నగడ్డ అంగన్వాడీ కేంద్రం నందు ఈరోజు గ్రాడ్యుయేషన్ డే జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా అధికారి లక్ష్మీబాయి సీడిపివో కృష్ణచైతన్య , సూపర్వైజర్ జ్యోతి, పాల్గొనడం జరిగింది. పిల్లల తల్లులు గర్భిణి బాలింతలు , కిశోర బాలికలు టీచర్ అనురాధ బాయి పాల్గొనడం జరిగింది. ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, విద్యులత , లావణ్య ఏడబ్ల్యుహెచ్ పాల్గొనడం జరిగింది.

## కమిషన్ ఆదేశాలు మేరకు ఈ వి ఎం ల తరలింపు

**-జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్**



**టీ మీడియా, ఏప్రిల్ 20, వనపర్తి బ్యూరో :** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు మొదటి ర్యాండమైజేషన్ అనంతరం ఈ. వి. ఎం లను వనపర్తి రిటర్నింగ్ అధికారి నాగేష్ కు అప్పగిస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్ తెలిపారు.శనివారం ఉదయం ఆర్డిఓ కార్యాలయం ఆవరణలోని ఈవీఎం గోదాం నుండి ప్రజా ప్రతినిధుల సమీక్షలో క్లోజ్ కంటైనర్ లో పోలీస్ భద్రతతో చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ కు తరలించారు. ఎన్నికల కమిషన్ సూచన మేరకు బ్యాలెట్ యూనిట్స్ కంట్రోల్ యూనిట్స్. వివి ప్యాట్స్ లను పోలీస్ బందోబస్తు నడుమ చిట్యాల లోని తరలిస్తున్నట్లు తెలిపారు. చిత్రంలో వనపర్తి జిల్లా సహాయక రిటర్నింగ్ అధికారి ఎం నాగేష్, వనపర్తి స్థానిక తహసిల్దార్ యాదగిరి, వనపర్తి జిల్లా ఎన్నికల సి సెక్షన్ తాసిల్దార్ రమేష్ రెడ్డి, భాజపా రాజు ప్రవీణ్, కుమారస్వామి, సిపిఎం పరమేశ్వర ఆచారి, కాంగ్రెస్ వేనా చారి, బిఎస్పి భరత్, తెదేపా శేఖర్, ఎంఐఎం రహీం సమీక్షలో తరలింపు జరిగింది.

## గంజాయి పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**-750 గ్రాముల స్వాధీనం**



**టీ మీడియా,ఏప్రిల్20,గోదావరిఖని :** 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకతీయ నగర్ లోని ఒక ఇంట్లో గంజాయి ఉన్నదనే నమ్మదగిన సమాచారం మేరకు శనివారం టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రవి ప్రసాద్ సిబ్బంది తో కలిసి ఇంటిని తనిఖీ చేయగా 750 గ్రాములు డ్రై గంజాయి లభించింది. అనంతరం అక్కడ ఉన్న ఇద్దరినీ విచారించగ వారి పేర్లు బీరవేని అబిలాష్,గంధ్రేటి కార్తీక్ అని తెలిపి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో అమ్ముతానని తెలపడం జరిగింది.ఇంట్లో లభించిన గంజాయి స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ కోసం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.

## హర్యానాలో రైతులు ఆరెస్టు.. 54 రైళ్లు రద్దు




**టీ మీడియా,ఏప్రిల్20,ఢిల్లీ :** రైతుల నిరసనలు హోరెత్తడంతో రైల్వే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇంతకీ ఎక్కడ అనుకుంటున్నారా ? పంజాబ్లోని పాటియాలా జిల్లాలో ఉన్న శంభు రైల్వే స్టేషన్లో !! ఇక్కడ వరుసగా నాలుగో రోజు (శనివారం) కూడా అన్నదాతలు రైలు పట్టాలపైకి వచ్చి నిరసనకు దిగారు. దీంతో అంబాలా–అమృత్సర్ మార్గంలో మొత్తం 54 రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ఇటీవల 'చలో ఢిల్లీ' మార్చ్ సందర్భంగా హర్యానా పోలీసులు ముగ్గురు పంజాబ్ రైతులను అరెస్టు చేశారు. వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పంజాబ్ అన్నదాతలు గత మూడు రోజులుగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రైతుల నిరసనల వల్ల 380 రైళ్ల రాకపోకలపై ప్రభావం పడింది. ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు. ముగ్గురు రైతులను హర్యానా పోలీసులు విడుదల చేసే వరకు నిరసన కొనసాగిస్తామని రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ స్పష్టం చేశారు.

## పిడుగుపాటుతో ఐదుగురికి గాయాలు



**టీ మీడియా,ఏప్రిల్20,మాక్లూర్** :మండలంలోని దర్మోరా గ్రామ శివారులో వరి ధాన్యం అరబెడుతున్న రైతులకు పిడుగు పడి గాయాల పాలైన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. దర్మోరా గ్రామానికి చెందిన శివ, బన్నీ, నారా యణ, శంకర్, సుంకరి దర్మన్న వడ్లు ఆరబెట్టుతుండగా వారిపై పిడుగు పడింది. బాధితులను వెంటనే చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శివ, బన్నీ హనుమాన్ మాల ధరించారు. వారిద్దరికి బలమైన దెబ్బలు తగిలినట్లు స్థానికులు తెలిపారు. ప్రస్తుతం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## గుత్తా సుఖేందర్ రెడ్డి రివర్స్ గేర్

**- కేసీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు.**



**టీ మీడియా, ఏప్రిల్ 20, హైదరాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ కి మరో బిగ్ షాక్ తగిలే అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్పై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీలో ఆరు నెలల ముందు నుంచే కేసీఆర్ ఎవరికీ అపాయింట్మెంట్ ఇవ్వడం లేదు. అందుకే నాయకులంతా పార్టీని వీడుతున్నారు. అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే, తాజాగా గుత్తా కాంగ్రెస్ నేతలతో టచ్లోకి వెళ్లాడని వార్తలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ నేతల నుంచి స్పష్టమైన హామీ సైతం రావడంతో ఆ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నాడని తెలుస్తోంది. ఇదే నిజమైతే నల్లగొండలో బీఆర్ఎస్కు భారీ దెబ్బ పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## సైనిక్ స్కూల్ దిలిసియం స్కూల్ వార్షిక ఉత్సవాలు

**-ప్రారంభించిన ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి**



**టీ మీడియా, ఏప్రిల్ 20, వనపర్తి బ్యూరో :** హైదరాబాద్ లోని సైదాబాద్ - సంతోష్ నగర్ , ఐ.ఎస్. సదన్ ప్రాంతాల్లో ఉన్న హైదరాబాద్ సైనిక్ స్కూల్, ది లిసియం స్కూల్ వార్షిక ఉత్సవాలను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.వేలాది మంది విద్యార్థులతోపాటు వారి కుటుంబ సభ్యులు ఈ వార్షిక ఉత్సవాలకు హాజరయ్యారు.విద్యా సంస్థల డైరెక్టర్ జిత్తు ప్రసాద్ రెడ్డి , కరెస్పాండెంట్ డాక్టర్ రేణుక , ఉషా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యా సంస్థల ఫౌండర్ స్వర్గీయ విజయా చిత్ర పటానికి పూల మాలలు వేసి వారి సేవలను అతిథులు స్మరించుకున్నారు.

## గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షా, ప్రధాన కార్యదర్శి ఎన్నిక



**టీ మీడియా, ఏప్రిల్ 20, పెద్దపల్లి:**తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం సమావేశం పెద్దపల్లి లోని నందన గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమావేశం లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా పడాల కొమురయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గా జొంగోని సదయ్య గౌడ్ లను రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్ నియమించడం జరిగింది. అందరి సహకారం తో గీత కార్మిక సంఘాలను కలుపుకొని త్వరలో జిల్లా సంఘం తో పాటు అన్ని అనుబంధ సంఘాల ఎన్నిక పూర్తి చేయడం జరుగుతుంది అని ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరామ్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం 12 మందితో దళాన్ని దండు కట్టి 12 వేల సైన్యాన్ని తయారుచేసి గోల్కొండ ను ఏలుతున్న మొఘల్ సామ్రాజ్యవాదంను అంతం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల రాజుగా రాజ్యాధికారాన్ని చేపట్టారని అందుకే మన సంఘం గీతా కార్మికుల అభ్యున్నతి కి పాటుపడుతూ వారి బ్రతుకులు మార్చేందుకు కృషి చేస్తుంది అని కోడూరి పరుశరామ్ గౌడ్ పేర్కొన్నారు.సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం గత 12 సంవత్సరాలుగా సర్వాయి పాపన్న గుట్టలను గ్రెనేట్ వ్యాపారుల నుండి కాపాడడం జరిగిందని, సర్వాయి పాపన్న చరిత్రను ప్రజలకు తెలిసే విధంగా ప్రభుత్వం పాఠ్య పుస్తకాల లో చేర్చాలని ప్రభుత్వాన్నికోరిందని తెలియ జేశాడు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పడాల కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామ గ్రామీణ గీత కార్మికులను సంఘటిత పరిచి గీత కార్మికుల సమస్యలను పరిష్కరించుకొనుటకు ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు.నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. సంఘం ఫౌండర్ మెంబెర్స్ సింగం సత్తయ్య గౌడ్, గోపాగోని సారయ్య గౌడ్, తో పాటు 14 మండలాలకు చెందిన ముఖ్య గౌడ నేతలు పాల్గొన్నారు.

## రైతు కన్నీరు పెడితే చర్యలు తప్పవు.

**టీ మీడియా,ఏప్రిల్20, గోదావరిఖని:** రైతు కన్నీరు పెడితే చర్యలు తప్పవని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ హెచ్చరించారు. శనివారం పాలకుర్తి మండలం ప్రతి గ్రామ గ్రామానికి ఐకెపి సెంటర్లను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మక్కాన్సింగ్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను కోతలు పెట్టకుండా 41:కిలోల 200 గ్రాములు మాత్రమే తూకం వేయాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కోతల పేరిట ఇబ్బంది పెట్టి మోసం చేస్తే మిల్లర్లు సంబంధించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారని, ఎమ్మెల్యే అన్నారు. ప్రతి రైతు సంతోషంగా ఉండాలి అన్నారు. రైతు కన్నీరు కారుస్తే ఎవరిని వదిలి పెట్టేది లేదన్నారు. జైలుకు పంపడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రంలో పరిశీలించి అక్కడ ఏదైనా రైతులకు ఇబ్బంది జరిగే అవకాశం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కూల్ కూల్... తెలంగాణకు వర్ష సూచన..



**టి మీడియా, ఏప్రిల్ 20,హైదరాబాద్** :లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఒక్కసారి వాతావరణం మారిపోయి నల్లటి మేఘాలు కమ్ముకున్నాయి. ఉదయం నుంచి చల్లని గాలులు వీస్తుండటంతో పొద్దున 7 గంటల నుంచే సూర్యుని సెగలతోపాటు వడగాల్పులతో సతమతమవుతున్న నగర ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు. వర్షం పడుతుండటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. రెండు రోజుల వరకు ఉరుములు, మెరుపులతో వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ ముందుగానే తెలిపింది. ఈ నెల 20 నుంచి 23 వరకు వర్షాలు కురిసే అవకాశముంది.అకాల వర్షాలు రైతన్నకు శాపంగా మారాయి. సిద్దిపేట జిల్లా మండలంలో నంగునూరు మండలంలో కురిసిన గాలివానకు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. కవర్లు కప్పి రక్షించే ప్రయత్నం చేసినా వేగంగా వీచిన గాలులకు కవర్లు కొట్టుకుపోయాయి. ధాన్యం రాశులు, బస్తాలు వరద నీటికి తడిసిపోయాయి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు. భారీ వర్షంతో కల్లాల్లో ఉన్న ధాన్యం నీటిపాలై అపార నష్టం వాటిల్లింది.అల్పపీడన ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. విదర్భ నుంచి కర్ణాటక మీదుగా ద్రోణి కొనసాగుతున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంపై బలంగా ద్రోణి ప్రభావం ఉండనుంది. రేపు కూడా రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశం ఉండటున్నారు. హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరిన్ని ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు అలాగే మరికొన్ని ప్రాంతాల్లో వడగళ్లవాన పడే అవకాశం ఉందని సూచించింది ఐఎండీ.

## పెళ్లి వేడుకలో ఫుడ్ పాయిజన్ - 24మందికి అస్వస్థత



**టి మీడియా, ఏప్రిల్20,భోజ్‌పూర్ :** పెళ్లి వేడుకలో ఫుడ్ పాయిజన్ జరిగి దాదాపు 24మంది అస్వస్థతకు గురైన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని భోజ్‌పూర్‌లో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానిక గ్రామస్థులు ఉమా శంకర్ మాట్లాడుతూ %ౌ%. భోరాహి తోలా నివాసి బిమల్ యాదవ్ కుమారుడు అజరు యాదవ్ ఆధ్వర్యంలో పెళ్లి కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ తిలకంలో పాల్గనేందుకు అందరూ శుక్రవారం వచ్చారని తెలిపారు. నిన్న రాత్రి అందరూ స్వీట్లు, చేపల కూర తిన్నారని%ౌ% దీని తర్వాత ఒక్కసారిగా అందరూ అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. అస్వస్థతకు గురైన వారంతా తోలా, అయార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్నాన్, పసౌర్ గ్రామాలకు చెందిన నివాసితులని చెప్పారు. వారిలో చాలామంది పిల్లలు, ముసలివారు, చాలా మంది మహిళలు ఉన్నారని %ౌ% వాంతులు, విరేచనాలు, కడుపునొప్పితో అరిచారని వివరించారు. వెంటనే అందరినీ చికిత్స కోసం జగదీష్‌పూర్ సబ్–డివిజనల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ అక్కడ కూడా వారి ఆరోగ్యం మెరుగుపడలేదని అనంతరం మెరుగైన వైద్యం కోసం అందరినీ అర సదర్ ఆస్పత్రికి తరలించారని తెలిపారు. చాలా మంది స్వీట్లు మాత్రమే తిన్నారని, మరికొందరు చేపలు, అన్నం కూడా తిన్నారని బంధువు తెలిపారు. అస్వస్థతకు గురైన వారందరి పరిస్థితి గతంలో కంటే మెరుగ్గా ఉందని అర సదర్ ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డులో డ్యూటీ డాక్టర్ సుజిత్ తెలిపారు. ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి వంటి ఫిర్యాదులు ఉన్నాయి. అయితే ప్రజలందరికీ ప్రథమ చికిత్స అందించారు. కొందరిని అబ్జర్వేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి మెరుగుపడిన తర్వాత, వారు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవుతారని డాక్టర్లు తెలపడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం

**పలు జిల్లాలో భారీ వర్షం.**

**-కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం**



**టీ మీడియా, ఏప్రిల్ 20, హైదరాబాద్ :** భానుడి భగభగలతో ఇన్నాళ్లు అల్లాడిన ప్రజలకు వర్షాలు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా తెల్లవారుజాము నుంచి పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన పడుతోంది. ముఖ్యంగా వరంగల్, హనుమకొండ, కాజీపేట, ధర్మసాగర్, వేలేరు మండలాల్లో, జనగామ: స్టేషన్ ఘనపూర్‌లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తోంది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో వడగండ్ల వాన కురుస్తుండటంతో ఐకేపీ సెంటర్‌లో నిల్వ చేసిన ధాన్యం తడిసిపోయింది.

**సిద్దిపేట జిల్లాలో**

అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుండటంతో మామిడి, నిమ్మ పంటలు నేలరాలుతున్నాయి. వర్షానికి సిద్దిపేట పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న పత్తి , కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది. పలుచోట్ల చేతికి వచ్చిన వరి పంట, మామిడికాయలు నేలరాలాయి. కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతులు లేకపోవడంతో ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**నిజామాబాద్ లో**

తెలంగాణలో అకాల వర్షా లు రైతులను వెంటాడుతు న్నాయి. పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలు తీరని నష్టాన్ని మిగులుస్తున్నాయి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈదురు గాలులతో కురిసిన వానతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది.కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని పలు గ్రామా ల్లో కురిసిన వడగళ్ల వానకు పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. ధాన్యం కొను గోలు కేంద్రాలలో ధాన్యం బస్తాలు, ఆరబెట్టిన ధాన్యం తడిసి రైతులకి నష్టం చేకూరింది...

## జైలులో ఘర్షణ.. ఇద్దరు ఖైదీలు మృతి



**టి మీడియా, ఏప్రిల్20, సంగ్రూర్ :** జైలులో ఖైదీల మధ్య ఘర్షణ.. ఈ ఘర్షణలో ఇద్దరు ఖైదీలు మరణించారు. మరో ఇద్దరు ఖైదీలు గాయపడ్డారు. పంజాబ్‌లోని సంగ్రూర్‌లో జైలులో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం రాత్రి 7 గంటలకు నలుగురు ఖైదీలను ఒక సెల్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆ బ్యారక్‌లోకి ప్రవేశించిన తొమ్మిది మంది ఖైదీలు పదునైన ఆయుధాలతో ఆ నలుగురు ఖైదీలపై దాడి చేశారు. కాగా, ఖైదీల మధ్య ఘర్షణను నివారించేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ సంఘటనలో ఇద్దరు ఖైదీలు మరణించగా మరో ఇద్దరు ఖైదీలు గాయపడ్డారు. మృతులను హర్ష్, ధర్మేందర్‌గా, గాయపడిన వారిని గగన్‌దీప్ సింగ్, మహ్మద్ సెహ్వాజ్‌గా గుర్తించారు. మరోవైపు గాయపడిన ఖైదీలను సంగ్రూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే మెరుగైన చికిత్స కోసం వారిని పాటియాల ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. నలుగురు ఖైదీలపై తొమ్మిది మంది ఖైదీలు ఎందుకు దాడి చేశారో అన్నదానిపై జైలు అధికారులు, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## గోల్డ్ టెర్రర్ ఎటాక్..

**-రూ.75,000 రేటుకు పసిడి..**



**టీ మీడియా, ఏప్రిల్ 20, హైదరాబాద్ :** బంగారం ఎవ్వరూ ఊహించని రీతిలో ర్యాలీని కొనసాగించి 10 గ్రాములకు రూ.75,000 స్థాయికి చేరుకుంది. దీంతో బంగారం అనే మాట వినాలంటేనే పసిడి ప్రియులు హడలిపోతున్నారు. కనీసం గ్రాముల్లో బంగారం కొనాలన్నా టన్నుల్లో భయపడుతున్నారు.22 క్యారెట్ల పసిడి ధరశనివారం 100 గ్రాములకు ఏకంగా రూ.9,000 పెరగటంతో కొనుగోలుదారులు, షాపుల యజమానులు ఆందోళన చెందుతున్నారు. ఇదే క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో పెరిగిన తాజా రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో రూ.68,700, ముంబైలో రూ.67,950, ఢిల్లీలో రూ.68,100, కలకత్తాలో రూ.67,950, బెంగళూరులో రూ.67,950, కేరళలో రూ.67,950, వడోదరలో రూ.68,000, జైపూరులో రూ.68,100, లక్నోలో రూ.68,100, నాశిక్‌లో రూ.67,980, అయోధ్యలో రూ.68,100, బళ్లారిలో రూ.67,950, గురుగ్రాములో రూ.68,100, నోయిడాలో రూ.68,100 వద్ద కొనసాగుతున్నాయి.ఇదే క్రమంలో 24 క్యారెట్ల బంగారం ధరలు 100 గ్రాములకు రూ.9,800 పెరుగుదలను నమోదు చేసింది. ఈ క్రమంలో దేశంలోని ప్రముఖ నగరాల్లో పెరిగిన రిటైల్ 10 గ్రాముల గోల్డ్ రేట్లను గమనిస్తే.. చెన్నైలో రూ.74,950, ముంబైలో రూ.74,130, ఢిల్లీలో రూ.74,280, కలకత్తాలో రూ.74,130, బెంగళూరులో రూ.74,130, కేరళలో రూ.74,130, వడోదరలో రూ.68,000, జైపూరులో రూ.74,280, లక్నోలో రూ.74,280, నాశిక్‌లో రూ.74,160, అయోధ్యలో రూ.74,280, బళ్లారిలో రూ.74,130, గురుగ్రాములో రూ.74,280, నోయిడాలో రూ.74,280గా ఉన్నాయి. ఏపీ–తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.67,950గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.74,130 వద్ద %ఫ్రఱ%కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి రూ.1,000 పెరిగి రూ.90,500 వద్ద కొనసాగుతోంది.

## ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలి

**మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని**



**టీ మీడియా, ఏప్రిల్ 20, మహానంది:** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తమపై అసత్య ఆరోపణలు మానుకోవాలని మహానంది మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మేము పార్టీ మారగానే, తమపై అసత్య ఆరోపణలు, తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారని, అలాగే ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో కావాలని అల్లర్లు సృష్టించి, గొడవలు చేయాలని చూస్తున్నారన్నారు. శ్రీశైలం,మహానంది దేవస్థానంలో కార్తికేయ ఏజెన్సీల పేరుతో, ఉద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసింది మీరు కాదా, సీతారామపురం గ్రామంలో 1. 75 సెంట్లు స్థలాలను గ్రామానికి చెందిన నాయకుడు కబ్జా చేస్తే, అతన్ని మీ పార్టీలో చేర్చుకున్నది మీరు కదా అని అన్నారు. ఎంపీపీ పదవి కోసం మమ్మల్ని 50 లక్షలు డబ్బులు డిమాండ్ చేశారని, శ్రీశైలం నియోజకవర్గంలో మూడు సంవత్సరాలుగా రైతులకు ఎండాకారు పంటలకు నీళ్లు కూడా ఇవ్వలేదని అన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అసమర్థ పాలన మాకు నచ్చకనే పార్టీ మారామన్నారు.తెలుగుదేశం హయాంలో చక్రపాణి రెడ్డి ఎమ్మెల్సీగా పోటీ చేస్తే, ఆయనకు అండగా నిలబడి తమ వంతు ఆర్థిక సహాయం చేశామని, ఈ విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోకుండా, మా తండ్రి పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారని, తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నురి రామలింగారెడ్డి,తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అసదుద్దీన్? ఓవైసీ నామినేషన్..

**-ఆస్తులు, ఆయుధాలుఉన్నాయి**




**టి మీడియా, ఏప్రిల్ 20,హైదరాబాద్** :ఎంఐఎం ఎంపి అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకు మునుపు పాతబస్తీ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. ముందుగా అసదుద్దీన్ ఓవైసీ చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీతో పాటు మజ్లిస్ ఎమ్మెల్యేలు అహ్మద్ బలాలా, మొహమ్మద్ ముబీన్, జుల్ఫికర్ అలీ, జాఫర్ హుస్సేన్ మెరాజ్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొయినుద్దీన్, ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్, మాజీ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్, యాసర్ అర్ఫాజ్‌లతో పాటు స్థానిక ఎంఐఎం కార్పొరేటర్లతో కలిసి చార్మినార్? మక్కా మసీదుకు చేరుకున్నారు. అక్కడ శు క్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మక్కామసీదు నుంచి చార్మినార్, గుల్జారాహౌజ్‌ల మీదుగా మదీనా నయాపూల్ నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. పాతబస్తీలోని ఏడు నియోజకవర్గాల నుంచి భారీగా మజ్లిస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చి సామూహిక ర్యాలీలో పాల్గొన్నారు. దారిపొడవునా ఎంఐఎం శ్రేణులు మజ్లిస్ జెండాలు చేత పట్టుకుని పాల్గొన్నారు.

### ఆస్తుల వివరాలు..

చరాస్తులు (నగదు, బంగారం, బీమా మొదలైనవి అసదుద్దీన్ ఓవైసీ పేరు మీద రూ.2.80 కోట్లు, జీవిత భాగస్వామి పేరు మీద రూ.15.71 కోట్లు ఉన్నట్లు అఫిడవిట్లో పొందుపరిచారు. స్థిరాస్తులు (భూమి- వాణిజ్య %ౡ% వ్యవసాయం) మార్కెట్ విలువ ప్రకారం అతని పేరు మీద రూ.16.01 కోట్లు ఉన్నాయని.. జీవిత భాగస్వామి పేరు మీద రూ. 4.90 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయుధాల విషయానికొస్తే.. ఒక %చీ% బోర్ .22 పిస్టల్, మరో %చీ% బోర్ 30-60 రైఫిల్ ఉన్నాయని అఫిడవిట్లో తెలిపారు. రూ.7 కోట్లు రుణాలు తీసుకున్నామని అసదుద్దీన్ ఓవైసీ ఈసీకి తెలిపారు. తాను 1994 లో లండన్?లో బార్-అట్-లా, ఎల్ఎల్?బి లింకన్స్ ఇన్ చదువుకున్నానని.. తనపై 5 పెండింగ్ కేసులు ఉన్నాయని వివరించారు.